www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 4 మే 2023
4
చిత్తూరు

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచాలి: ఏపీడీ

ప్రజాశక్తి -పాలసముద్రం
మండల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఏపీడీ సుబ్రహ్మణ్యం తెలిపారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాసన్, ఏపీఓ బాల సమీక్షంలో ఉపాధిహామీ సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఏపీడీ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో 300మంది కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తుండాలని సూచించారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పనులు కల్పించే బాధ్యత సంబంధిత ఫీల్డ్‌అసిస్టెంట్‌దే అని సూచించారు. పనులు నాణ్యతగా చేయాలన్నారు, పనులు జరిగే చోట రెండు ఫోటోలు మెట్ల సహాయంతో ఆన్లైన్లో అప్లోడ్ చేస్తేనే కూలీలకు సక్రమంగా బిల్లువస్తుందని తెలిపారు.

బాబోయ్.. కంపు.. కంపు..

- కంపోస్టు యార్డుతో ప్రజలకు తప్పని ఇక్కట్లు
- స్పందించని మున్సిపల్‌అధికారులు

డంపింగ్‌లో చెత్తను కాల్చడం వల్ల పరిసరాల్లో వ్యాపిస్తున్న పొగ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

స్వచ్ఛభారత్, స్వచ్ఛసర్వేక్షన్ ఇంటింటా చెత్తసేకరణలో చిత్తూరు నగర పాలక సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉంది. చిత్తూరు నగర పాలక సంస్థ అమలు చేస్తున్న పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తసేకరణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇంటింటా చెత్తసేకరణ కోసం ఆటోలు ఏర్పాటు చేసి చెత్తసేకరణ పన్నులు వసూళ్లు చేస్తోంది. నగర పౌరులకు మెరుగైన వసతుల కల్పన కోసం ఈ టాయిలెట్స్ ఏర్పాటు, ఇంటింటికీ వాలంటీర్ల ద్వారా పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన నగర పాలక సంస్థ ప్రజాఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది.

అయితే బీడీ, హమాలీ, ఆటో రిక్షా కార్మికులు పెద్దసంఖ్యలో నివాసం ఉన్న లెనిన్‌నగర్, మంగ సముద్రం, హౌసింగ్ కాలనీలోని మున్సిపల్ కంపోస్టు యార్డు వల్ల అక్కడి ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే నగరపాలక సంస్థకు ఏమాత్రం పట్టడం లేదు. ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేస్తామంటూ ఏండ్ల తరబడీ నగర పాలక సంస్థ అధికారులు మభ్యపెడుతూ ఉన్నారు. ఫలితంగా కంపును భరిస్తూనే లెనిన్‌నగర్, మంగ సముద్రం హౌసింగ్ కాలనీ వాసులు కాలం గడపాల్సి వస్తోంది.

ఇండ్ల మధ్యతో నగర పాలక సంస్థ కంపోస్టు యార్డు కంపు, పొగతో కాలుష్యంతో 500 కుటుంబాలు అల్లాడుతున్నాయి. ఇండ్ల మధ్యలో ఉన్న కంపోస్టు యార్డును నగర శివారప్రాంతానికి తరలించాలని ప్రజలు పలుమార్లు విజ్ఞప్తులను నగర పాలక సంస్థ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో కంపోస్టు యార్డు చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు నానాయాతన పడాల్సి వస్తోంది. ఏండ్ల తరబడీ కంపోస్టు యార్డు తరలింపు కోసం చేస్తున్న సుదీర్ఘపోరాటం చేసిన నగర పాలక సంస్థ అధికారులు, పాలకులు కనికరించక పోవడంతో ఇదేమి కర్మరా బాబు... అంటూ నెత్తినోరు కొట్టుకుంటుకుంటూ భరించలేని కంపు (దుర్గధం) దట్టమైన పొగల మధ్య జీవనం సాగించాల్సిన దుర్గతి ఏర్పడింది. స్వచ్ఛభారత్, స్వచ్ఛచిత్తూరు అంటూ గొప్పలు చెబుతున్న అధికారులు ఓ సారి తమ కష్టాన్ని చూసి డంపింగ్ యార్డును మార్చాలని వేడుకుంటున్నారు.

ఎప్పుడో నగరం అంతగా అభివృద్ధి చెందని రోజుల్లో సుమారు 40, 50 సంవత్సరాల క్రితం చిత్తూరు మున్సిపాలిటీగా ఉన్న కాలంలో చిత్తూరు, కాణిపాకం రోడ్డులోని మంగసముద్రం వద్ద డపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. కాలక్రమేనా ఈప్రాంతంలో ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాలను కేటాయించింది. మగసముద్రం హౌసింగ్ కాలనీ పేరుతో 350 మందికి డంపింగ్ యార్డు సమీపంలో 20ఏండ్ల క్రింతం మంజూరు చేయడంతో ఈప్రాంతంలో జనవాసాలు ఏర్పడాయి. ఇదే ప్రాంతంలో లెనిన్‌నగర్ ఏర్పడింది. మంగసముద్రం హౌసింగ్ కాలనీ-2 ఏర్పడింది. నగరం విస్తరించింది. ప్రైవేట్ వెంచర్లు వెలశాయి. డంపింగ్ యార్డు చూట్టూ ఉన్న భూముల విలువ పెరిగింది. ఆవాసాలు పెరిగాయి. నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన 15 ఏకరాల కంపోస్టు డంపింగ్ యార్డు చూట్టు ఉన్న మంగసముద్రం, లెనిన్‌నగర్, ఓబనపల్లి, మంగసముద్రం కాలనీల్లో భవన నిర్మాణ కార్మికులు, బీడీ కార్మికులు, రిక్షా కార్మికులు నగరంలో చిన్నపాటి కూలిపని చేసుకొనే పేదలే అధికంగా నివాసం ఉంటున్నారు.

ముసిగిన చెత్త మధ్యలోనే ఆవాసాలు..

ఇండ్ల మధ్యలో ఉన్న డంపింగ్‌యార్డు వల్ల చుట్టుపక్కల నివాసం ఉన్న పేదలు ఇబ్బందులకు గురైతున్నారు. నెలకో.. రెండు నెలలకో ఒకసారి చిత్తూరు నగర పరిధిలోని 50డివిజన్లలో సేకరించిన చెత్తకు నిప్పు పెట్టడంతో 15, 20 రోజుల పాటు కాలుతున్న చెత్తనుండీ వచ్చే దుర్గధమైన పొగతో కళ్లు ఎరుపుగా మారి కంపు భరించలేక అల్లాడుతున్నారు. ప్రతిరోజు డంపింగ్‌యార్డు కంపు భరించాల్సి వస్తోందని డంపింగ్‌యార్డు చుట్టూ ఉన్న పేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డులోని చెత్తకు నిప్పుపెడితే దట్టమైన కంపుగొట్టే పొగమూడు కిలోమీటర్లు మేర వ్యాపించి 500 కుంటుంబాలపై తీవ్రప్రభావం చూపుతోంది. చిన్నపిల్లలు, గర్భవతులు, వృద్ధులు పొగకారణంగా ఇబ్బందులు పడుతూ తిండికూడా తినడం లేదని చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయం నుండీ సాయత్రం వరకు డంపింగ్‌యార్డు కంపు భరించాల్సి వస్తోందంటున్నారు.

డంపింగ్ యార్డు మార్చాలి..

ప్రజాఆరోగ్యన్ని దృష్టిలో ఉంచుకొని నివాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును మార్చాలని డంపింగ్ చుట్టూ ఉన్న పేదలు సుదీర్ఘపోరాటం చేస్తున్నారు. రెండేళ్ళ క్రితం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పెద్దఎత్తున ఉద్యమించారు. చెత్తసేకరణ ట్రాక్టర్లను అడ్డుకున్నారు. డంపింగ్ యార్డు ముందు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. అప్పటి నగర కమిషనర్, ప్రజాప్రతినిధులు యార్డును మరో ప్రాంతానికి మారుస్తామని హామీ కూడా ఇచ్చారు. ఈమేరకు అప్పటి నగరపాలక సంస్థ కౌన్సిల్ డంపింగ్ యార్డును మరో ప్రాంతానికి మారుస్తున్నట్లు తీర్మానం చేసింది. తీర్మానం చేసి ఏండ్లుగస్తున్నా... డంపింగ్ యార్డు మారో ప్రాంతానికి మార్చలేదు. తీవ్రమైన కంపు, చెత్త తగుల బెట్టినప్పుడు వచ్చే పొగలో ఇక్కడి 500 కుటుంబాలు సహజీవనం చేయాల్సి వస్తోంది.

గత పది రోజుల క్రితం డంపింగ్ యార్డులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థలకు నిప్పుపెట్టడంతో దట్టమైన పొగ కారణంగా ఈ ప్రాంతంలో నివాసం ఉన్న 500 కుంటుంబాలు నానా అవస్థలు పడ్డాయి. నెలరోజుల పాటు మంటలు తగ్గి పొగతగ్గే అవకాశం ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. మంటలు చల్లార్చి నివాసాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును మరోప్రాంతానికి మార్చాలని కోరుతున్నారు.

ప్రత్యామ్నాయం చూస్తున్నాం..
- డాక్టర జె.అరుణ, మున్సిపల్ కమిషనర్

నివాసాల మధ్య ఉన్న కంపోస్టు డంపింగ్ యార్డు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నది వాస్తవమే మార్చేందుకు కౌన్సిల్ ఆమోదం ఉంది. నగర పరిధిలోని మూడోగేటు బండపల్లి వద్ద నగర పాలక సంస్థకు చెందిన 15ఏకరాలను కంపోస్టు యార్డు కోసం కేటాయించడం జరిగింది. అక్కడికి చెత్తను తరలించే ప్రయత్నం కూడా చేశాం. అక్కడి వాసులు అడ్డుకోవడంతో ప్రజల విజ్ఞప్తి మేరకు కాస్తా ఆగాం. నివాస ప్రాంతాల మధ్య ఉన్న డంపింగ్ యార్డు మార్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కొంత సమయం పడుతుంది. చెత్తనుండీ వచ్చే కంపు తగ్గించి, పొంగను కంట్రోల్ చేసేందుకు చర్యలు తీసుంటున్నాం.

డం పింగ్ యార్డు మార్పు చేయాలంటూ ఆందోళన చేస్తున్న వామపక్ష పార్టీల నేతలు (ఫైల్‌ఫొటో)

విశాఖ ఉక్కును కాపాడుకుందాం..

రాస్తారోకోలో వామపక్షాల పిలుపు

చిత్తూరులో జ్యోతీరావు పూలే విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చిత్తూరులో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద హైవేలో రాస్తారోకో సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ కార్యదర్శి నాగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య, ఏఐటియుసి నాయకురాలు రమ, మహిళా సంఘం నాయకులు విజయ, గౌరీ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమానికి నాయకత్వం వహించి నడపాల్సిందిపోయి, నిర్భందానికి పూనుకోవడం రాష్ట్రానికి సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అరెస్టు అయిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు వెంటనే అఖిలపక్ష సమావేశం నిర్వహించి, కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమం జరగనీయకుండా పోలీసులు అడ్డుకొని అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. విశాఖ ప్లాంట్ పరిరక్షణకు పోరాడుతున్న వారిపై నిర్బంధం ప్రయోగించి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుయుక్తులకు రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలకడం గర్హనీయమన్నారు. రాష్ట్ర ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుక్ను విశాఖ స్టీల్‌ప్లాంటును తెగనమ్మడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోంది. స్టీల్‌ప్లాంటుకు ముడిసరుకు, వనరులు అందకుండా చేసి ఇబ్బందులపాలుచేస్తున్నదని అన్నారు. 811 రోజులుగా కార్మికులు తమ నిరసనలను తెలియజేస్తూనే ఉన్నా వారి పోరాటానికి సంఘీభావంగా ట్రేడ్ యూనియన్లు, వామపక్షాలు, ప్రజాసంఘాలు మే 3వ తేదీన రాస్తారోకోలు జరపకుండా రాష్ట్ర వ్యాప్తంగా నిన్న రాత్రి నుండే ట్రేడ్ యూనియన్‌లు, ప్రజాసంఘాల నాయకులను హౌస్ అరెస్టులు చేశారని, ముఖ్యమంత్రి పర్యటన పేరుతో ఉత్తరాంధ్రలో ట్రేడ్ యూనియన్, వామపక్ష, ప్రజాసంఘాల నాయకులలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. ఈఅరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక, ఉద్యోగ సంఘాలతోను, రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం జరపాలని కోరారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు సుబ్రహ్మణ్యం, రాజశేఖర్, సిపిఐ, ఏఐటీయూసీ సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ విధానాలను ఉవిరమించుకోవాలని పలమనేరు వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద జాతీయ రహదారిపై విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు మేరకు ప్రైవేటీకరణను ఉసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి గిరిధర్ గుప్తా, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ 2022 వరకు ప్రతి సంవత్సరం రూ.950కోట్లు లాభాన్ని అర్జించిందని ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వానికి రూ.50వేల కోట్లు, రాష్ట్ర ప్రభుత్వానికి రూ.15000కోట్లు పన్నుల రూపంలో చెల్లించిందన్నారు. ఇంకా నిర్మాణం కాని కడప స్టీల్‌ప్లాంట్‌కు రాష్ట్ర ప్రభుత్వం సొంత గనులు కావాలని అడుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మణిహారంగా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరీ, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వార్ ఈశ్వర్, సిఐటియు మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి మంజునాథ్, ఏపీ రైతు సంఘం నాయకులు గుర్రప్ప, వ్యకాసం పలమనేరు, గంగవరం మండలం కార్యదర్శులు పాకాల సుబ్రహ్మణ్యం, గుర్రం సుబ్రహ్మణ్యం, సిపిఎం నాయకులు హైదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు

నగరి: విశాఖఉక్కు పరిశ్రమను పరిరక్షించుకుందామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అన్నారు. రాష్ట్రపార్టీ పిలుపు మేరకు బుధవారం ఓం శక్తి ఆలయ సమీపం బైపాస్ సర్కిల్ వద్ద రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వం విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని విక్రయించడానికి కంకణం కట్టుకున్నదని దాన్ని ఎదుర్కోవాలని అన్నారు. ప్రైవేటుపరం చేయకూడదని చేస్తున్న పోరాటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వేలన్, బాషా, మురళి, దాామురెడ్డి, ఏఐటియుసి నాయకులు సత్తార్ రూప్ కుమార్, నాగరాజు, మోహన్, రాజేంద్ర పాల్గొన్నారు.

పలమనేరులో..

నగరిలో..

విద్యుత్ కనెక్షన్ల ప్రక్రియ వేగవంతం చేయండి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా కుప్పం రెస్కోపరిధిలో ఉన్న జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఇల్లు పూర్తి అయిన వారికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సగలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, హౌసింగ్ పీడీ పద్మనాభం, రెస్కో ఎండి సుబ్రహ్మణ్యంతో సమావేశమై రెస్కో పరిధిలోని జగనన్న లేఅవుట్‌లో విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన ఇంటికి విద్యుత్తు, తాగునీటి కనెక్షన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో కుప్పం రెస్కో పరిధిలో ఉన్న 85 జగనన్న హౌసింగ్ లేఔట్లలో ఇంటి నిర్మాణాలు పూర్తయిన వారికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ప్రక్రియను వేగవంతంగా పూర్తిచేయాలని తెలిపారు. రెస్కో పరిధిలో 85 జగనన్న హౌసింగ్ లేఔట్లు ఉండగా, 26 జగనన్న హౌసింగ్ లేఔట్లలో విద్యుత్ కనెక్షన్ అందించేందుకు అవసరమైన అన్నిచర్యలు చేపడుతున్నామని రెస్కో ఎండి కలెక్టర్‌కు వివరించారు. ఈసమావేశంలో డీఈలు రమేష్ రెడ్డి, గురురాజ్, డ్రెస్కో ఏడీ సాగర్, ఏఈ మణిరత్నం పాల్గొన్నారు.

'ఉపాధి'లో రూ.6.50 కోట్లు ఖర్చు

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: 2022- 23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం కింద రూ.6.50కోట్లు నిధులు వినియోగించినట్లు ఎంపీడీవో శ్రీదేవి, ఉపాధి హామీ మండల ఏపీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గత ఏడాది 6300మంది కూలీలకు 2.39లక్షల పనిదినాలు పని కల్పించినట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 10వేలు మంది కూలీలకు గాను 2.82లక్షల పని దినాలు కల్పించాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు చెప్పారు. ఏడాదిలో ప్రధానంగా మండలంలోని రైతులు ద్వారా 250 ఎకరాల భూమిలో వివిధ రకాల పండ్లతోటలు పెట్టించడానికి రైతులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీలో రైతుల పొలాల్లో సరిహద్దు గట్ల వద్ద టేకుచెట్లు, టెంకాయ చెట్లు నాటుకునేందుకు ప్రత్యేక అవకాశం ఉన్నట్లు చెప్పారు.

కేసుల పరిష్కారానికి సహకరించండి

సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి- పలమనేరు: అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి అందరూ సహకరించాలని పలమనేరు సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీనివాసరావు అన్నారు. ఆ మేరకు పట్టణంలోని సబ్‌కోర్టులో పలమనేరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డితోపాటు కోర్టు, పోలీసు సిబ్బందితో జాతీయ మెగా లోక్ అదాలత్‌పై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో జరిగిన లోక్‌అదాలత్‌లో అందరి సహకారంతో ఎక్కువ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పలు రకాల కేసులను పరిష్కరించామని తెలిపారు. అదేవిధంగా ఈనెల 13న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ శాతం రాజీమార్గంలో కేసుల పరిష్కారానికి ఇరుపార్టీలు సమన్యాయంతో కలిసేందుకు పోలీసు శాఖ, బార్ అసోసియేషన్ సభ్యులు తమవంతు సహాయ సహకారాలు అందించి లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు.

శ్మశాన వాటికలకు హద్దులు ఏర్పాటు చేయండి

తహశీల్దార్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సగిలి షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, జిల్లాలో మొదటివిడతలో 134 గ్రామాలలో సర్వే రాళ్లు నాటే ప్రక్రియను ఈనెల 10వ తేదీ లోపు పూర్తిచేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్ తహశీల్దార్లను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలిసి రెవెన్యూ, రీసర్వే, పిఓఎల్ఆర్ ఇతర సంబంధిత అంశాలపై చిత్తూరు, పలమనేరు, కుప్పం, నగరి, ఆర్డీఓలు, అన్ని మండలాల తహశీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రీసర్వే కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, మొదటి విడతలో జిల్లాలో 134 గ్రామాలలో పూర్తి అయ్యిందని, ఈ 134గ్రామాలలో సర్వేరాళ్లు నాటే ప్రక్రియను ఈనెల 10వ తేదీ లోపు పూర్తిచేయాలని అన్నారు. మొదటివిడతలో 1,44,320 స్టోన్ ప్లాంటేషన్ చేయవల్సి ఉండగా, ఈనెల 2వ తేది వరకు 88,855 సర్వేరాళ్లను నాటడం జరిగిందని తెలిపారు. మిగిలిన సర్వేరాళ్లనాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. భూముల స్వచ్ఛీకరణకు సంబంధించిన మొదటివిడతలో 134 గ్రామాల్లో పూర్తికాగా, రెండవవిడతలో 54 గ్రామాలలో ప్రారంభించామన్నారు. అర్బన్ మినహా జిల్లాలో అన్ని గ్రామాలలో భూముల స్వచ్ఛీకరణ చేపట్టాలని తెలుపుతూ.. ఎన్నో ఏళ్లుగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చేపట్టిన రీసర్వే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జిల్లాలో ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్‌లలో కొత్తగా గుర్తించిన శ్మశాన వాటికలకు హద్దులతోపాటు, గతంలో ఉన్న శ్మశానవాటికలకు కూడా హద్దులు నిర్ణయించాలన్నారు. ఈ అంశానికి సంబంధించి పూర్తి ప్రక్రియను ఈనెల 15లోపు పూర్తి చేయాలన్నారు. శ్మశానవాటికలకు దారి సమస్య ఉన్న చోట దారి ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 13న లోక్‌అదాలత్ ఉందని, తహశీల్దార్ వారి పరిధిలో రెవెన్యూకు సంబంధించిన కేసులను పరిష్కరించుకునేందుకు కషి చేయాలన్నారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోస్టేషన్‌ల ఏర్పాటుకు అవసరమైన భూమిని గుర్తించాలని తెలిపారు. ఈసమీక్షకు ఎఎస్‌పి శ్రీలక్ష్మి, చిత్తూరు ఆర్‌డిఓ రేణుకా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలమనేరు, నగరి ఆర్‌డిఓలు శివయ్య, సుజన, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ అధికారుల విధులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ నిర్వహణ పూర్తి బాధ్యత అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లదే అని జిల్లా పరిషత్ ఛైర్మెన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ మండలాల ఎంపిడిఒ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జెడ్పి ఛైర్మన్ మాట్లాడుతూ మండల పరిషత్ పరిపాలనాధికారులు ఆర్‌టిఐ యాక్ట్, లోకాయుక్త కేసులు, కోర్టుకేసులపై తగుశ్రద్ధ వహించి, గవర్నమెంట్ ప్లీడర్‌తో మాట్లాడి వకాలత్ వేసి, రిట్ పిటిషన్ వేసి, పేరా వైస్ రిమార్కులు తయారు చేసి, కోర్టుకు సబ్మిట్ చేయవల్సిందిగా తెలిపారు. పీరియాడికల్ రిపోర్టులు, ఆఫీసు అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులు ప్రతినెలా క్రమం తప్పకుండా పంపాలన్నారు. మండల పరిషత్, గ్రామ సచివాలయంలో పేస్ అటెండెన్స్‌పై తగు రిపోర్టులను ప్రతిరోజు ఉదయం 11 గంటల లోపల పూర్తి వివరాలతో జడ్పీ ఆఫీసుకు పంపాలని జడ్పీ సీఈఓ ఆదేశించారు. పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి, వి.కోట, కుప్పం, రామకుప్పం, గుడిపల్లె, శాంతిపురం, పుంగనూరు, సదుం, సోమల, చౌడేపల్లి, పులిచెర్ల, రొంపిచెర్ల ఎఒలు పాల్గొన్నారు.



అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు

బ్యాంకర్లు విరివిగా రుణాలిచ్చి

ఆర్థిక స్వావలంబన కల్పించండి : కలెక్టర్

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ద్వారా బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేసివారి ఆర్థిక స్వావలంబనకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో బ్యాంకర్ల డిస్టిక్ రివ్యూ కమిటీ (డిసిసి) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వాల సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు విరివిగా రుణాలు మంజూరు చేయడం ద్వారా అర్హులైన వారి ఆర్థిక స్వావలంబనకు చర్యలు చేపట్టాలని తెలిపారు. చిరువ్యాపారులకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న తోడు పథకం కింద బ్యాంకర్ల ద్వారా అందిస్తున్న రూ.10వేలు ఆర్థిక సాయానికి సంబంధించి బ్యాంకుల వారీగా కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ప్రధానమంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ స్కీం కింద అందించిన దరఖాస్తులను బ్యాంకర్లు పరిశీలించి ఈ నెలాఖరులోపు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధశాఖలకు సంబంధించి అమలు చేస్తున్న పథకాలకు క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రుణాల మంజూరు చేయడం ద్వారా రైతులకు ఎంతో ఉపయోగకర మవుతుందని అన్నారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు బ్యాంకర్ల తోడ్పాటతో పరిశ్రమలస్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయన్నారు. పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘ మహిళలకు రుణాల మంజూరుతో ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయాన్ని అందించాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు మాట్లాడుతూ 2022-23 సంవత్సరానికి గాను షార్ట్‌టర్మ్ క్రాప్ ప్రొడక్షన్ లోన్స్, వ్యవసాయ అనుబంధ శాఖలవారి కార్యకలాపాల నిమిత్తం నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించి రుణాలు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి బ్యాంకు బ్రాంచ్‌కు సచివాలయంలోని ఇద్దరి సిబ్బందిని రికవరీ నిమిత్తం మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. స్టాండప్ ఇండియా, ముద్రలోన్స్, ఎస్సీ,ఎస్టీలకు ఎక్కువగా మంజూరు చేయాలని డిక్కీ తరపున కోరారు. వివిధశాఖల ద్వారా అమలవుతున్న పథ కాలకు బ్యాంకుల ద్వారా పొందే ఆర్థికసాయం మంజూరుకు సంబంధించిన అంశాలపై సమావేశంలో శాఖల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా అనిల్ ఫుడ్‌ప్రొడక్ట్స్‌కు రూ.40 లక్షల రుణం మంజూరుకు సంబంధించిన చెక్కును లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. డిజెడ్ఎం ఇండియన్ బ్యాంక్ రాజేష్, ఆర్‌బిఐ ఎల్‌బిఓ నాగప్రవీణ్, నాబార్డు ఎజిఎం ప్రశాంత్, డిఆర్‌డిఎ, మెప్మా, పిడిలు తులసి, రాధమ్మ, సాంఘిక సంక్షేమశాఖ అధికారి రాజ్యలక్ష్మి, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమశాఖ అధికారులు మురళీ కష్ణ, మధుసూదన్ రెడ్డి, శోభారాణి, జిఎం డిఐసి చంద్ర శేఖర్, వివిధ బ్యాంకులకు చెందిన మేనేజర్లు పాల్గొన్నారు.

గడపగడపలో మంత్రికి ఘనస్వాగతం

ప్రజాశక్తి- నగరి: నవరత్నాలే నవశకానికి నాంది పలుకుతుందని, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం పేదల పాలిటవరంగా మారిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల క్రీడాశాఖ మంత్రి ఆర్కేరోజా అన్నారు. బుధవారం ఆమె మున్సిపల్ పరిధి రామ్‌నగర్ ఎ,బిలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లిన మంత్రిని స్థానికులు ఆప్యాయంగా ఆహ్వానించారు. వారికి మంత్రి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను వివరిస్తూ బుక్‌లెట్లను అందించారు. పథకాలు అందడంలో ఏవైనా ఉన్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజలు సూచించిన సమస్యలకు అధికారుల ద్వారా పరిష్కారమార్గం చూపారు. ఈసందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకం ప్రతి పేద ఇంటి తలుపు తట్టి వారికి వరాలు కురిపించిందన్నారు. సిఫారసులు లేకుండా ప్రభుత్వ సహకారం లబ్దిదారుల ఖాతాలకే చేరుతుందన్నారు. ఇంతటి పారదర్శకమైన పాలన ఎన్నడూ జరగలేదన్నారు. పేదల సంక్షేమమే అజెండాగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతోందన్నారు. ఇలాంటి పాలన కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లోను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బలపరచాలన్నారు. కార్యక్రమంలో మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పీజీ నీలమేఘం, వైస్‌చైర్మన్ బాలన్, కౌన్సిలర్లు బిలాల్, భూపాలన్, మున్సిపల్ సచివాలయ కన్వీనర్ దయానిధి, నాయకులు జైలాబ్దీన్, ముబారక్, ఎన్‌సీ ఆనంద కుమార్, మురుగ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎంపీటీసీ వైసీపీలో చేరిక

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో రొంపిచెర్ల టిడిపికి చెందిన ఎంపీటీసీ రహీమాబి బుధవారం వైఎస్ఆర్సిపి లోకి చేరారు. మంత్రి పెద్దిరెడ్డి ఎంపీటీసీకి వారి కుటుంబ సభ్యులకు పార్టీ కండువా కప్పి వైఎస్ఆర్సిపిలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసిన గుర్తింపు లేదన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రాష్ట్రంలో చేపడుతున్న అభివద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామన్నారు. పార్టీ కోసం ఎల్లవేళలా తమ వంతు కషి చేస్తామని, పార్టీ కోసం నిరంతర కష్టపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి, రొంపిచర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని గొల్లచీమనపల్లి పంచాయతీ పరిధిలోని గొల్లచీమనపల్లె, గిడ్డిండ్లు, తావడకప్పం గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రారంభించారు. ఆయన వెంట వైసిపి రాష్ట్ర కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి, జిల్లా ఎంపిపిల అధ్యక్షులు మొగసాల రెడ్డప్ప, సర్పంచ్ ఝాన్సీ నాగభూషణ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బుధవారం 467 గహాలను సందర్శించడం జరిగిందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను నేరుగా ఇంటికే అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పాలన సాగుతోందని, జగన్ మరోమారు ఆశీర్వదించమని కోరడం కోరారు. గంగినాయనపల్లి సర్పంచ్ రేణుక శంకర్‌రెడ్డి, ఆలపల్లి సర్పంచ్ రమణారెడ్డి, లక్కనపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, బైరెడ్డిపల్లి సర్పంచ్ కె.వెంకటేష్, కమ్మనపల్లి సర్పంచ్, బేలపల్లి సర్పంచ్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించండి సారూ..!

ప్రజాశక్తి- గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో తాత్కాలిక సిబ్బంది సమ్మె 5వ రోజు బుధవారం కొనసాగింది. విశ్వవిద్యాలయ పక్షాన ఆచార్య అనురాధ రెక్టార్ హోదాలో వచ్చి మంగళవారం జరిగిన మీటింగ్‌కు సంబంధించిన కొన్ని విషయాలు ఉద్యోగులతో పంచుకున్నారు. ఎమ్మెల్సీ భరత్ ముఖ్యమంత్రిని కలవడం జరిగిందని, విశ్వవిద్యాలయంలో బోధినేతర సిబ్బంది ఎదుర్కొంటున్న జీతాల సమస్యపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై ముఖ్యమంత్రి వెంటనే ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా జీతభత్యాలు చెల్లించాలని, ఏదైనా స్పెషల్‌గ్రాంట్ విశ్వవిద్యాలయంకి మంజూరు కావాలంటే కూడా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉద్యోగులందరూ తమ సమస్యలను పరిష్కరిస్తే తప్ప విధుల్లోకి చేరబోమని స్పష్టంగా రెక్టార్‌కి తెలియజేశారు. అనంతరం ఉద్యోగులందరూ తమ నిరసనలో భాగంగా బుధవారం మోకాళ్లపై నిల్చుకొని తమ న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు.

150 మందికి అన్నదానం

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండల కేంద్రమైన గంగాధర నెల్లూరు అన్న క్యాంటీన్‌లో బుధవారం నాటికి 180 రోజులు పూర్తయ్యాయి. పెనుమూరు మండలం రాచరంగయ్యగారిపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర ఎన్టిటీయుసి కార్యనిర్వాహక కార్యదర్శి లోకనాథ నాయుడు సోదరుడు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ స్వర్గీయ మోహనాయుడుకు ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని అన్న క్యాంటీన్లో పేదల 150మందికి టిడిపి నేతలు అన్నదానం చేశారు. పార్లమెంటు నాయిబ్రాహ్మణ సాధికార కమిటీ కార్యదర్శి హరిప్రసాద్, నేతలు రాజేంద్రన్, రామ్మూర్తి, శంకర్, చంద్రన్ పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేస్తున్న టిడిపి నేతలు

'ఉపాధి' సమస్యల పరిష్కారానికి కృషి: ఎంపిడిఓ

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలో ఉపాధిహామీ పనులు అజరామంగా జరుగుతున్నాయని, పని కావల్సిన వారికి తగినంత పని కల్పించడం జరుగుతుందని మండల పరిషత్ అభివద్ధి అదికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. చలమంగళం పంచాయతీ పరిధిలోని కొత్తముద్దేపల్లి, ఒడ్డూరు గ్రామాలలో జరుగుతున్న చెరువు, మట్టిరోడ్డు పనులను తనిఖీచేసి ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న వేతనదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వేతనదారులు పనిజరుగుతున్న ప్రదేశాలలో ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు కావాలని, తాగునీరు సదుపాయం కల్పించాలని, వేసవిఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున నీడ సౌకర్యం కల్పించాలని, గడ్డపార తదితర పనిముట్లు అందజేయాలని ఎంపిడిఓను కోరారు. స్పందించిన ఎంపిడిఓ మండలంలో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, తాగునీరు సదుపాయం తక్షణమే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉపాధి పనులు జరుగుతున్న ప్రదేశాలలో సౌకర్యాలు, వేతనదారుల పనిముట్లు విషయంలో ఉన్నతాధికారులతో మాట్లాడతానని తెలిపారు. కొత్తముద్దేపల్లి గ్రామంలో లక్షల రూపాయిల ఎస్టిమేషన్‌తో జరుగుతున్న చెరువు పనులలో 78మంది వేతనదారులను, ఒడ్డూరు గ్రామంలో 4లక్షల రూపాయిలతో జరుగుతున్న మట్టిరోడ్డు పనులలో 57మంది వేతనదారులను తనిఖీలో గుర్తించారు. క్షేత్రసహాయకులు వివిఎస్.కష్ణ, మేట్లు దొరస్వామి, ఆనంద్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

కుప్పం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా రాజు

ఏకగ్రీవంగా నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నికలు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ ఎస్ఎం.రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కుప్పం నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ సమావేశాన్ని బుధవారం కుప్పంలోని ఓప్రైవేటు కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టుల సమక్షంలో ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా అస్గర్, ఉపాధ్యక్షులుగా నరేంద్ర, సీఎం రమేష్ కుమార్, కేజీ నాగరాజు, సుబ్రహ్మణ్యం, కార్యదర్శిగా ఎం.శివశంకర్, సంయుక్త కార్యదర్శిగా హరినాథ్, యువరాజు, కోశాధికారిగా బేటప్ప, కార్యవర్గ సభ్యులుగా పవన్, దుర్గాప్రసాద్, లెనిన్ బాబు, భూపతి, నవీన్, సోమరామిరెడ్డి, శివకుమార్, ఇంతియాజ్, రామచంద్ర, మంజునాథ్, కిరణ్ కుమార్, ముని, రాజేంద్ర, వినోద్ కుమార్, నూతన ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టులు నాగరాజు, సోమయ్య, కేఎన్.ప్రసాద్ గౌరవ సలహాదారులుగా సీనియర్ జర్నలిస్ట్ ఆర్.శ్రీనివాసులు, సంక్షేమకమిటీ ఛైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ ఎన్‌కే.సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి 65 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ కుటుంబాలకు విద్య, వైద్యం, సంక్షేమం

జర్నలిస్టు కుటుంబాలకు విద్యా, వైద్యం, సంక్షేమమే లక్ష్యంగా నూతన కమిటీ పనిచేస్తుందని, నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ సమస్యతో పాటు పలు సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కషి చేస్తామని అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఎస్ఎం.రాజు, అస్గర్‌లు పేర్కొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలి: తహశీల్దార్

వీడియో కాన్ఫరెన్స్‌లో తహశీల్దార్, సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి- ఎస్ఆర్‌పురం: రెవెన్యూ సంబంధిత, ప్రజలకు కావలసిన ధ్రువీకరణ పత్రాలకు తమ సచివాలయ పరిధిలో నమోదు చేసుకోవాలని తహశీల్దార్ లోకనాథ పిళ్లై తెలిపారు. బుధవారం మండలంలో కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ సచివాలయంలో సంబంధితశాఖ అధికారులు అర్హులైన లబ్ధిదారులకు ఫిర్యాదుదారులకు వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని పరిష్కారంకాని సమస్యలు ఉంటే పైస్థాయి అధికారులకు రిపోర్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయ వ్యవస్థను బలోపేతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రధానంగా అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇంటిస్థలం, ఇంటి పట్టా అందించాలని, అసైన్మెంట్ చేసుకున్న భూములను గుర్తించి సంబంధిత లబ్ధిదారుల వివరాలు భూపంపిణీ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా శ్మశానం లేని గ్రామాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన శ్మశానానికి స్థలం కేటాయించి, కేటాయించిన స్థలాన్ని సంబంధిత గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలను తీసుకువెళ్లి అందరి సమక్షంలో శ్మశాన భూమిని గ్రామానికి అప్పగించాలని అన్నారు. అనంతరం విధులు పట్ల నిర్లక్ష్యంగా వహించిన వారిపట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆటో స్పేర్‌పార్ట్స్ కాల్చిన కేసులో

ముగ్గురు నిందితులు అరెస్టు



విలేకరుల సమావేశంలో నిందితులను చూపుతున్న పోలీసులు

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని ఎంబిటి రోడ్డు, మర్కజ్ కాంప్లెక్స్‌లో బిస్మిల్లా ఆటోస్పేర్ పార్ట్స్‌ను కాల్చివేసిన సంఘటనలో ముగ్గురు వ్యక్తులు అరెస్టు చేసి కారును స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సిఐ మాట్లాడారు. ఆటోస్పేర్ పార్ట్స్‌ను కాల్చివేసిన ఘటనకు సంబంధించి పట్టణంలోని పలమనేరు టౌన్, మండలం, పాతపేట, ఆర్‌కెవీధిలో కాపురం ఉంటున్న షేక్ అబ్దుల్ రహమాన్ ఫిర్యాదు మేరకు పలమనేరు అర్బన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ సుబ్బారెడ్డి, సిబ్బందితో కలిసి సాంకేతిక నైపుణ్యాల ఆధారంగా చిత్తూరు టౌన్, అశోకపురంలోని ఓంశక్తి గుడి వద్ద సదరు నిందితులు జంషీర్ ఏ ఇమ్రాన్ (32), జావీద్ (27), జిలానీ (51)లు కారును పెట్టుకొని ఉన్నారని సమాచారంతో అక్కడికి వెళ్ళి వాళ్ళను అరెస్టు చేసి విచారణ చేపట్టారు. అబ్దుల్ రహమాన్, అతని తమ్ముడు జిలాని ఇద్దరూ ఆటోస్పేర్ పార్ట్స్ పెట్టుకొని కలిసి వ్యాపారం చేస్తూ ఉండేవారు. 2 సంవత్సరాల క్రితం వారిద్దరూ విడిపోయి, వేరువేరుగా వ్యాపారం చేసుకొంటూ ఉన్నారు. ఈ మధ్యకాలంలో వారిద్దరికీ ఆటోస్పేర్‌పార్ట్ షాపు, డబ్బులు, ఆస్తి విషయంగా గొడపడ్డారు. అబ్దుల్ రహమాన్ జిలానికి డబ్బు, షాపులో భాగం ఇవ్వలేదని బాధతో జిలానీ అతని బావమరిది జంషీర్ ఏ ఇమ్రాన్‌తో అక్కడ షాపు లేకుండా కాల్చేయమని చెప్పాడు. దీంతో ఏప్రిల్ 28వ తేదిన రాత్రి జంషీర్, చిత్తూరులోని అతని స్నేహితులు ఎస్.జావిద్‌ను, శంకర్‌ను తీసుకుని వచ్చి షాపుపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టారు. ఆ పెట్రోల్ వారు వచ్చిన కారుపై పడి కారు వెనుకభాగం కూడా కాలిపోయినదని చెప్పారు. అబ్దుల్ రహమాన్ ఫిర్యాదు మేరకు ముగ్గరిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు సిఐ తెలిపారు. సంతపేటకు చెందిన శంకర పరారీలో ఉన్నాడని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు.

పిడుగుపాటుకు పాడిఆవులు మృతి

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని వెజ్జుపల్లె గ్రామంలో మంగళవారం రాత్రి వర్షంతో పాటు పిడుగుపాటుకు ఓరైతుకు చెందిన రెండు పాడిఅవులు మతి చెందాయి. మండలం వెజ్జుపలెగ్రామంలో శేఖర్‌రెడ్డికి చెందిన రెండు ఆవులు చెట్టుకింద కట్టేసి ఉండగా ఇంటి సమీపంలో మంగళవారం రాత్రి పిడుగు పడటంతో రెండు పాడి ఆవులు మతి చెందాయి. ఒక్కొక్క పాడిఆవు 10 లీటర్ల పాలు ఇస్తున్నట్లు బాధిత రైతు శేఖర్‌రెడ్డి కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేశారు.

గోవిందమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని నిడిగుంట గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మోహన్‌రెడ్డి తల్లి గోవిందమ్మ బుధవారం మతి చెందారు. స్థానిక నాయకులు సమాచారంతో ఎమ్మెల్యే వెంకటే గౌడ్ నిడిగుంట గ్రామానికి వచ్చి ఆమె పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. స్థానిక సర్పంచ్ సుబ్రహ్మణ్యం రెడ్డి, వైస్ ఎంపీపీ జీడి బాబు, నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

ప్రజాశక్తి- కార్వేటినగరం

మండల పరిధిలోని సీడీ.కండ్రిగ గ్రామంలో నడవీధి గంగమ్మ జాతర బుధవారం ఘనంగా ముగిసింది. మంగళవారం ఉదయం అమ్మవారికి ప్రీతికరమైన అంబలి సమర్పణతో ప్రారంభమైన జాతర బుధవారం అమ్మవారిని జల్దితో ముగిసింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి గ్రామవీధుల్లో వైభవంగా ఊరేగించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ప్రముఖులు, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

అలరించిన అర్జున తపస్సు

ప్రజాశక్తి- కార్వేటినగరం: అమ్మపల్లి వద్ద జరుగుతున్న శ్రీద్రౌపదీ దేవీ సమేత ధర్మరాజుల వారి 29వ మహాభారత వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అర్జున తపస్సు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. వేకువ జామున అర్చకులు స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ద్రౌపదీదేవీ ఉత్సవమూర్తితో పాటు శ్రీకష్ణ, భీమ, అర్జున, నకుల, సహదేవుల ఉత్సవ విగ్రహాలను గ్రామవీధులో ఊరేంగించారు. అనంతరం 12గంటలకు ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అర్జున తపస్సుమాను వద్దకు చేరుకున్న అర్జున వేషదారి అర్జున తపస్సు ఘట్టానికి సంబంధించిన పద్యాలను ఆలపిస్తూ తపస్సుమాను అధిరోహిస్తూ వెంట తీసుకెళ్ళిన వీబూతి, నిమ్మపళ్లను భక్తులపై విసిరారు. దీంతో వీబూది, నిమ్మపళ్ల కోసం భక్తులు ఎగబడ్డారు. అర్జున తపస్సు కార్యక్రమానికి అమ్మపల్లి గ్రామస్తులు ఉభయదారులుగా వ్యవహరించారు.

'సమసమాజ నిర్మాణానికి పత్రికలే కీలకం'

ప్రజాశక్తి- వెదురుకుప్పం: సమసమాజ నిర్మాణానికి పత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని జెన్‌అకాడమీ అధ్యక్షులు, గంగాధర నెల్లూరు నియోజకవర్గం వైసీపీనేత నూకతోటి రాజేష్ బుధవారం అన్నారు. ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధి లాగా పనిచేస్తున్నాయని, ప్రభుత్వాలు పత్రికా స్వేచ్ఛను గౌరవించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి జర్నలిస్టు నిస్వార్థసేవతో పనిచేయాలని కోరారు. నిజాన్ని నిర్భయంగా, నిస్వార్ధంగా తమ గళం, కలంతో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న పాత్రికేయులకు, పత్రికా యాజమాన్యానికి ప్రపంచపత్రికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

మోహన్ మురళికి సన్మానం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ వెదురుకుప్పం క్లస్టర్ ఇంచార్జి పి.మోహన్ మురళి జన్మదిన పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం టిడిపి నాయకులు ఆయన్ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు బోడిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు వరప్రసాద్, నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షులు అమర్నాథ్, బూత్‌కమిటీ కన్వీనర్ రాజగోపాల్, మండల తెలుగుయువత కార్యదర్శి గాంధీ, మండల ఎస్సీసెల్ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జడ్‌పిటిసిని కలిసిన మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: జెడ్‌పిటిసి కేశవులు గత కొన్ని రోజుల క్రితం ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చిలపల్లి హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ప్రస్తుతం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ రెడ్డప్పరెడ్డి బుధవారం చప్పిడిపల్లిలోని జెడ్‌పిటిసి కేశవులను కలిసి పరామర్శించారు.

'మహాకవి శ్రీశ్రీ'మార్గం ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: 'శాశ్వత అభివృద్ధి మా అజెండా' అని తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. నగర పరిధిలోని 17వ డివిజన్ ఓబులం ఆస్పత్రి నుంచి గ్రీన్ పార్కు అపార్టుమెంట్ వరకూ 22 లక్షల 75వేల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహాకవి శ్రీశ్రీ మార్గాన్ని బుధవారం ఉదయం మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరితతో కలిసి ప్రారంభించారు. ఉప మేయర్ ముద్రనారాయణ, అభినయ్‌రెడ్డి, కార్పొరేటర్లు ఎస్‌కె బాబు, ఆంజనేయులు, నరసింహ ఆచారి, అదనపు కమిషనర్ సునీత, ఎస్ఇ మోహన్ పాల్గొన్నారు.

'జగనన్న మహిళా మార్టు' రాష్ట్రంలో ముందంజ

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ :

ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన జగనన్న మహిళ మార్ట్‌లు మహిళ సాధికారత లక్ష్యంతో రాష్ట్రంలో ముందంజలో నడుస్తున్నాయి, మార్ట్ ద్వారా మహిళలను పారిశ్రామిక వ్యక్తులుగా తీర్చి దిద్దడమే లక్ష్యమని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మెప్మా మిషన్ డైరెక్టర్ వి. విజయ లక్ష్మి బుదవారం చిత్తూరు జిల్లా సిబ్బంది సమావేశం నందు తెలిపారు. ఒక్కొక్క సంఘ సభ్యుల వాటా ధనం 150 రూపాయలతో మార్ట్ లను ఏర్పాటు చేసి తక్కువ ధరలతో నాణ్యమైన వస్తువులతో, అమ్మకాలు సంవత్సరానికి 3. 8 కోట్లతో ముందంజలో ఉన్నాయని, రానున్న 3 నెలల్లో 20 మార్టులను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సంఘ సభ్యులు మాత్రమే కాకుండా ప్రజలు అందరూ మార్టు లలో కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ రాధమ్మ పాల్గొన్నారు.

'గంగమ్మ' సేవలో రక్షణ శాఖ సలహాదారు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:

ఆధ్యాత్మిక నగరంలోని గంగమ్మ దేవతను రక్షణ శాఖ సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి దర్శించుకుని, పూజలు నిర్వహించారు. ప్రాచీన కాలంలో గంగమ్మ దేవతను దర్శించుకుని తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్లే ఆచారం ఉండేదని గుర్తుచేశారు. బుధవారం ఉదయం గంగమ్మ తల్లి పున్నప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవంలోపాల్గొన్నారు. తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ డి.హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. డాక్టర్ సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేయడానికి తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి కృషి అభినందనీయమన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి చెల్లెలైన గంగమ్మకు 700 సంవత్సరాలుగా జాతరలు నిర్వహిస్తున్నారని, దేశంలోనే జాతర ఇక్కడే మొదలైనట్లు ఆధారాలు ఉన్నాయని తెలిపారు. మహాకుంభాభిషేక మహోత్సవంగోపూజతో ప్రారంభమయ్యింది. ఆఫ్రాన్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థవారు తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా ఐదు లక్షల రూపాయలను విరాళంగా ఎంఎల్ఎకు అందజేశారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
L.P.No. 8 / 2020

Between:
R.Devi .....Petitioner
And:
1.D.Basha
2.P.Munirathnam Reddy .....Respondents

NOTICE TO RESPONDENT NO.1

To,
D. Basha,
S/o S. Ameer Basha,
D.No.7-323, New D.No.10.7.384,
Ramanaidu Colony,
Nagari Mandal,
Chittoor District.

Please take notice that the above petition filed against you, for recovery of pronote debt by the petitioner, same is posted to 11.05.2023 for your appearance. If you have got any objections you may be appear before the above said court at 10.30 A.M. on 11.05.2023, either in person (or) through an Advocate and file your objections, if any, if you fail to do so, the matter will be decided exparte.

Sri. K. Ajay Babu, B.A., B.L.,
Sri. N. Nadhamuni, LLM.,
Advocates, Puttur.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE OF CHITTOOR
I.A.NO. **474** OF **2019**
O.S.No. **294** OF **2013**

Between:
Kapil Chit Funds Pvt., Ltd.,
Chittoor Branch
Rep., by its Legal Officer
...Petitioner/Plaintiff
AND
M. Chandra Mouli & others
...Respondents/Defendants

NOTICE TO RESPONDENT NO. 4

To
4. G. Kumaraswamy, S/o
G. Ramappa, residing at D.No. 26-41, M.C. Palyam, Palamaner Town and Mandal, Chittoor District
Sir,

Please take notice that the above petition is posted to 14-06-2023 for your appearance. You may appear either in person or through an advocate on 14-06-2023 at 10.30 A.M. Without fail and file your objections if any, failing which the matter will be decided in your absence an ex party.

Hearing Date: 14-06-2023

Sd/-
SMT. B. LEELAVATHI,
ADVOCATE
CHITTOOR